క్లుప్తంగా

ఐదో రోజున.. ఐదు నామినేషన్లు

మదనపల్లె : సాధారణ ఎన్నికలు–2024లో భాగంగా 164–మదనపల్లె అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైన ఐదోరోజుకి ఐదు నామినేషన్లు దాఖలయ్యాయి. వైఎస్సార్ సీపీ తరపున ఎమ్మెల్యే అభ్యర్థి నిసార్అహ్మద్ సోమవారం మంచిరోజు కావడంతో.. ఉదయం దేవళంవీధిలోని ప్రసన్నవెంకటరమణస్వామి ఆలయం, జేసీఎం చర్చి, వన్నూర్‌సాబ్‌గుట్టలోని బాబా ఎహసానుల్లా వార్సీ దర్గాలో సర్వమత ప్రార్థనల అనంతరం ఒక సెట్ నామినేషన్ దాఖలు చేశారు. ఏపీఎండీసీ చైర్‌పర్సన్ షమీంఅస్లాం, మహేష్, అడ్వకేట్ శేషారెడ్డిలతో కలిసి నామినేషన్‌ను ఆర్వో హరిప్రసాద్‌కు అందజేశారు. బుధవారం 24వ తేదీన మరోసారి అట్టహాసంగా నామినేషన్ వేయనున్నట్లు తెలిపారు. జాతీయ చేతివృత్తుల ఐక్యవేదిక పార్టీ తరపున నల్రావుల మణిశంకర్ రెండోసెట్ నామినేషన్ దాఖలు చేశారు. మదనపల్లె మండలం కొత్తపల్లె పంచాయతీ రంగారెడ్డి కాలనీకి చెందిన బి.నరసింహానాయక్, పట్టణంలోని ప్రకాశంవీధికి చెందిన వి.ఉమాదేవి ఇండిపెండెంట్ అభ్యర్థులుగా నామినేషన్లు వేశారు. రామసముద్రం మండలం నారిగానిపల్లె పంచాయతీ ఎలకపల్లెకు చెందిన మల్లెల పవన్‌కుమార్‌రెడ్డి ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ తరపున నామినేషన్ వేశారు.

కాలుష్యాన్ని నివారిద్దాం... భూమిని కాపాడుకుందాం

మదనపల్లె : జీవకోటికి ఆహారాన్ని అందిస్తున్న నేల... అభివృద్ధి కోసం మనిషి చేసే విధ్వంసానికి బలై పోతోందని, సకలజీవులకు ప్రాణాధారం భూమేనని పేస్ సంస్థ డైరెక్టర్ వి.యస్.రెడ్డి అన్నారు. మినిస్ట్రీ ఆఫ్ ఎర్త్ సైన్సెస్ సౌజన్యంతో... సోమవారం పేస్ స్వచ్ఛంద సంస్థ, శ్రీ జ్ఞానాంబిక విద్యాసంస్థల ఆధ్వర్యంలో ధరిత్రీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులతో కలిసి పట్టణంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు.

డెంగీ పరీక్షలు పెంచండి

వాల్మీకిపురం : డెంగీ పరీక్షలను పెంచాలని జిల్లా మలేరియా నివారణాధికారి డాక్టర్ వేణుగోపాల రావు అన్నారు. సోమవారం మండలంలోని చింతపర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ల్యాబ్, ల్యాబ్ రికార్డులను పరిశీలించి, ఫ్రైడే డ్రైడే గురించి, వేసవికాలంలో వచ్చే వడదెబ్బ గురించి ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు. వడదెబ్బకు గురికాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, బిసిజి వ్యాక్సిన్‌పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డాక్టర్ శ్రీవిద్య, డాక్టర్ నాగభూషణం, సబ్ యూనిట్ అధికారి ముజీబ్‌బాష, సూపర్‌వైజర్ సుధాకర్, సిహెచ్‌వో ఇంద్రరాణి, తదితరులు పాల్గొన్నారు.


ఘనంగా చైతన్యరెడ్డి జన్మదిన వేడుకలు



ఎంపీ మిథున్‌రెడ్డితో చైతన్యరెడ్డి తదితరులు

పీలేరు రూరల్ : వైఎస్సార్‌సీపీ రాజంపేట పార్లమెంటరీ యువజన విభాగం కన్వీనర్ కన్వీనర్ ఎం. చైతన్యరెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. సోమవారం స్థానిక ఎంఎస్‌ఆర్ కల్యాణమండపం వద్ద మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి వెంకటమిథున్‌రెడ్డి చేతుల మీదుగా కేక్ కట్ చేసి కార్యకర్తలకు, నాయకులకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, ఏపీ ఎండీసీ డైరెక్టర్ హరీష్‌రెడ్డి, జెడ్పీటీసీ రత్నశేఖర్‌రెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ కడప గిరిధర్‌రెడ్డి, అభిషేక్, చక్రధర్, రెడ్డెన్న, లోకనాథరెడ్డి, రాజేష్‌రెడ్డి, జీవన్‌రెడ్డి, జావిద్ తదితరులు పాల్గొన్నారు.

200 కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరిక



వైఎస్సార్‌సీపీలో చేరుతున్న వారికి పార్టీ కండువాలు కప్పుతున్న మంత్రి

కలకడ : మంత్రి పెద్దిరెడ్డి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాజంపేట పార్లమెంట్‌సభ్యులు పివి మిథున్‌రెడ్డి, పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి సమక్షంలో మండలంలోని ఆరు పంచాయతీల నుంచి 200 కుటుంబాలు టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలోకి చేరారు. వారికి మంత్రి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఎనుగొండపాళ్యం పంచాయతీ నుంచి 15 కుటుంబాలు మోహన్‌రాజ్, కుమార్‌నాయుడు ఆధ్వర్యంలో ఇ.కిషోర్, గొళ్ళపల్లెకు చెందిన నాగమల్లయ్య ఆధ్వర్యంలో, ఇ.రెడ్డిశేఖర్ ఆధ్వర్యంలో 15 కుటుంబాలకు చెందిన వారు చేరారు. గుడిబండ పంచాయతీలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రవికుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో మాజీ సర్పంచ్ వెంకటప్రసాద్‌రెడ్డి తన అనుచరులు 50 కుటుంబాలు చేరారు. దిగువతాండ పంచాయతీ నుంచి డాక్టర్ సురేష్‌నాయక్ ఆధ్వర్యంలో 30కుటుంబాలు, గంగాపురం పంచాయతీలో బీవీ నాయుడు ఆధ్వర్యంలో 20 కుటుంబాలు చేరాయి. పార్టీలో చేరిన వారందరికీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి వైఎస్సార్ సీపీ కండువాలు కప్పి ఆహ్వానం పలికారు. అందరూ పార్టీ విజయానికి కృషి చేయాలన్నారు.

పది ఫలితాల్లో మెరిసిన ఆణిముత్యాలు



రూపేష్ (594) కేవీపల్లె



జె. భార్గవి (592) పీలేరు



మదనపల్లె వివేకానంద మున్సిపల్ ఉన్నత పాఠశాల విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు



నాసియ(573)ను అభినందిస్తున్న హెచ్ఎం చెంగల్‌రాయుడు, ఉపాధ్యాయుడు శివారెడ్డి



వేణు (582) కేవీపల్లె | హిమవంత్‌రెడ్డి (580) కేవీపల్లె | మేఘనరెడ్డి (581) కేవీపల్లె | పి.లిఖిత (597) కలకడ | షగుఫ్త (576) కలకడ | జె.నవ్య (547)కలకడ | షమీంమ్ (581)కలకడ | హేమంత్‌కుమార్ (582)బురకాయలకోట | ఎస్.సోఫియా (574) సోంపల్లి



బిభువనేశ్వర్(573) చౌడసముద్రం | ఎం రేణుక (567) పెద్దమండ్యం | ఎస్ సల్మా (564) పెద్దమండ్యం | సి జోషిత (554) పెద్దమండ్యం | చేతన్‌కుమార్ (585)గుర్రంకొండ | కె.తబసుమ్ (583)కురబలకోట | లోకరక్షిత (582) ముదివేడు | రామ్ చరణ్‌రెడ్డి (582) ముదివేడు | ఏ.విష్ణువర్ధన్ (576) పీటీఎం



ఎం.తనూశ్రీ (565) పీటీఎం | హేమశ్రీ, (579) కలికిరి | సింధు (579) కలికిరి | పి.ఫలిసా అజ్మ (579)రెడ్డివారిపల్లె | పి.రెడ్డి శ్రీ (577) రెడ్డివారిపల్లె | ఎం.జస్మిత (575) రెడ్డివారిపల్లె | చాప్రీత్ (571) రెడ్డివారిపల్లె | ఎస్.శ్రావ్య (568) నిమ్మనపల్లె | కే శ్రావణి (566) నిమ్మనపల్లె



మైథిలి రెడ్డి (562) నిమ్మనపల్లె | ఎం.షీమాఖౌరీన్ (588) పీలేరు | ఎ.ఖౌరున్నీషా (584) పీలేరు | కల్యాణ్ (559) తంబళ్లపల్లె | ప్రశాంత్‌కుమార్‌రెడ్డి (555) తంబళ్లపల్లె | జోషిత (553) తంబళ్లపల్లె | కీర్తన (579) వాల్మీకిపురం | దీక్షిత (578) వాల్మీకిపురం | మిస్బాతస్నీమ్ (576) వాల్మీకిపురం

మదనపల్లె సిటీ : పదోతరగతి పరీక్షా ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనపరిచారు. సరైన ప్రోత్సాహం, ప్రేరణ, నాణ్యమైన బోధన అందిస్తే ఎవ్వరికీ తామేమీ తక్కువ కాదంటూ అద్భుత ఫలితాలను సాధించారు. గురుకుల పాఠశాలలో ఎం.ధోనిక 594 మార్కులు, హార్సిక 580, సౌమ్య 564 అత్యధిక మార్కులు సాధించారు. వీరిని ప్రిన్సిపల్ వసుంధరాదేవి, అధ్యాపకులు అభినందించారు. వివేకానంద మున్సిపల్ ఉన్నత పాఠశాలలో దీక్షిత, హేమమాలిని 582 మార్కులు సాధించారు. అలాగే స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఎ.చర్విషిత్ రెడ్డి 592, ఎస్.ఉన్నే సల్మా 569, రిజా అంజుమ్ 569, హలీమా సాదియా 566 మార్కులు సాధించారు. స్థానిక ఉర్దూ మున్సిపల్ ఉన్నత పాఠశాలలో సనా సాబర్ 539 మార్కులు సాధించింది. సీటీఎం జెడ్పీ ఉన్నత పాఠశాలలో గౌతమి 590 మార్కులు, ఉదయ్ శ్రీనివాసులురెడ్డి 581 సాధించారు.

అత్యుత్తమ ఫలితాలు

కేవీపల్లె : పదో తరగతి పరీక్షా ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించి తమ ప్రతిభను చాటుకున్నారు. గ్యారంపల్లె ఏపీ గురుకుల పాఠశాల విద్యార్థులు రూపేష్ 594, వేణు 582, హిమవంత్ రెడ్డి 580 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ బ్రహ్మాజీ తెలిపారు. 12 మంది విద్యార్థులు 550 పైగా మార్కులు సాధించారని, 41 మంది విద్యార్థులు 500 పైగా మార్కులు సాధించారని చెప్పారు. తమ పాఠశాల వందశాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. అలాగే కేవీపల్లె ఏపీ మోడల్ స్కూల్‌లో ఎస్. మేఘనరెడ్డి 581 మార్కులు, ఎం. రెడ్డిదీరజ్ 571, పద్మశ్రీ 565 మార్కులు సాధించి ప్రతిభ చూపినట్లు ప్రిన్సిపాల్ రెడ్డిప్రదీప్ తెలిపారు. మండలంలో 13 పాఠశాలల్లో 492 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 455 మంది ఉత్తీర్ణులై 92 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈవో రెడ్డిబాషా తెలిపారు.

10 ఫలితాల్లో బాలికలదే హవా

కలకడ : పదోతరగతి పరీక్ష ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల్లోని బాలికలదే హవా కొనసాగింది. కలకడ మండలం గరడప్పగారిపల్లెలోని ఏపీ గురుకుల(బాలికలు) పాఠశాలలో పి.లిఖిత (597) మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ సుమిత్ర తెలిపారు. తిరుపతి జిల్లా రామచంద్రాపురం మండలం, కొత్తవేపకుప్ప గ్రామానికి చెందిన సాధారణ రైతు కూలి ఇంట జన్మించిన పి.లిఖిత రాష్ట్ర స్థాయి ర్యాంక్ సాధించడంతో అనేక మంది అభినందించారు. కె.బాటవారిపల్లె ఉన్నత పాఠశాలలో 104 మందికి 97 మంది ఉత్తీర్ణత సాధించగా 576 మార్కులతో షగుఫ్త పాఠశాల మొదటి స్థానం సాధించాడు. కేజీబీవీలో 35 మందికి 35 మంది ఉత్తీర్ణత సాధించగా 547మార్కులతో జె.నవ్య పాఠశాల మొదటి స్థానం సాధించింది. కోన ఉన్నతపాఠశాలలో నాసియా(573)మార్కులు, ఆదర్శ పాఠశాలలో షేక్ షమీమ్ (581) మార్కులు సాధించాడు.

పది ఫలితాల్లో ప్రతిభ

ములకలచెరువు : మండలంలోని ఎనిమిది ప్రభుత్వ పాఠశాలల్లో సోమవారం వెలుబడిన పది పరీక్ష ఫలితాల్లో విద్యార్థులు మంచి ప్రతిభ కనభరిచి ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓ వెంకటరమణ తెలిపారు. మండలం మొత్తం 499 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా ఇందులో 413 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. బురకాయలకోట జెడ్పీహైస్కూల్‌కు చెందిన ఎన్. హేమంత్‌కుమార్ 582 మార్కుల సాధించాడు. సోంపల్లి జెడ్పీహైస్కూల్‌కు చెందిన ఎస్.సోఫియా 574 మార్కులు, చౌడసముద్రం జెడ్పీహైస్కూల్‌కు చెందిన బి.భువనేశ్వర్ 573 మార్కులు సాధించాడు.

పదిలో పెరిగిన ఉత్తీర్ణత శాతం

పెద్దమండ్యం : పదవ తరగతి ఫలితాలలో ఈ ఏడాది ఉత్తీర్ణతా శాతం పెరిగినట్లు అధికారులు తెలిపారు. మండలంలోని ఐదు ఉన్నత, ఒక కెజిబివి, మోడల్ పాఠశాలలకు చెందిన 398 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 367 మంది త్తీర్ణులైనట్లు చెప్పారు. కెజిబివి విద్యార్థిని ఎం రేణుక 567 మార్కులు, కలిచెర్ల ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని ఎస్ సల్మా 564 మార్కులు, అలాగే పెద్దమండ్యం మోడల్ పాఠశాలలో సి. జోషిత 554 మార్కులు సాధించింది.

సర్కారు విద్యార్థుల ప్రతిభ

కురబలకోట : పదో తరగతి ఫలితాల్లో కురబలకోట జెడ్పీ హైస్కూల్ మొదటి స్థానంలో నిలచింది. ఈ పాఠశాల విద్యార్థి కె. తబసుమ్ 583 మార్కులు సాధించింది. ముదివేడు మోడల్ స్కూల్లో జి. లోకరక్షిత 582, ఎన్. రామచరణ్‌రెడ్డి 582 మార్కులు సాధించారు. అంగళ్ల జడ్పీ హైస్కూల్ విద్యార్థి కె. రుచిత 572 సాధించింది. ముదివేడు జెజీబీవీ స్కూల్ నూరు శాతం ఫలితాలు సాధించి రికార్డు సృష్టించారు. ఏపీ మోడల్ స్కూల్ 102 మందికి 94 మంది పాసై 92 శాతం ఫలితాలు సాధించారు.

పది ఫలితాల్లో సత్తా

పెద్దతిప్పసముద్రం : పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో సర్కార్ పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. మండలంలోని కందుకూరు జెడ్పీ హైస్కూల్‌కు చెందిన ఏ.విష్ణువర్ధన్ 576 మార్కులు, ఏపీ మోడల్ స్కూల్‌కు చెందిన ఎం.తనూశ్రీ 565 మార్కులు సాధించారు.

బాలికల గురుకుల పాఠశాలలో..

కలికిరి : మండలంలోని మహాత్మాజ్యోతిభా పూలే బాలికల రెషిడెన్షియల్ గురుకుల పాఠశాలలో పదవ తరగతి విద్యార్థినులు వందశాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఒ కరీముల్లా, ప్రిన్సిపాల్ వై.సోమశేఖర్ తెలిపారు. జీవీ హేమశ్రీ, 579, ఎల్.సింధు 579 మార్కులు సాధించారు.

నిమ్మనపల్లె : పదో తరగతి పరీక్ష ఫలితాలలో నిమ్మనపల్లి మండలంలోని రెడ్డివారిపల్లె మోడల్ స్కూల్ విద్యార్థులు సత్తా చాటారు. రెడ్డివారిపల్లి మోడల్ స్కూల్ కు చెందిన విద్యార్థిని పి.ఫలిసా అజ్మ 579, పి.రెడ్డి శ్రీ 577, ఎం.జస్మిత 575, చాప్రీత్ 571 మార్కులు సాధించారు. నిమ్మనపల్లె జడ్పీ హైస్కూల్(తెలుగు) విద్యార్థిని ఎస్.శ్రావ్య 568, కే.శ్రావణి 566, కే మైథిలి రెడ్డి 562 మార్కులు, జడ్పీ హైస్కూల్ రెడ్డివారిపల్లి కు చెందిన ఎల్.హేమశ్రీ 560, ఇ వెంకట సాయి 559, కే రెడ్డి ప్రసాద్ 523, మార్కులు, బాలినాయన పల్లి హైస్కూల్లో ఎం షర్మిల 543 మార్కులు, నిమ్మనపల్లె ఉర్దూ హైస్కూల్లో షేక్ నిఖత్ భాను 532, సిఫ్లా ముస్కాన్ 513 మార్కులతో మెరిశారు.

గుర్రంకొండలో..

గుర్రంకొండ : మండలంలోని చెర్లోపల్లె జెడ్పీ హైస్కూల్‌కు చెందిన చేతన్‌కుమార్ 585 మార్కులతో మండల ఫస్ట్‌ర్యాంక్‌ను సాధించినట్లు ఎంఈవో సురేంద్రబాబు తెలిపారు. అలాగే తెలుగు జెడ్పీహైస్కూల్‌కు చెందిన శ్రీలేఖ 569 మార్కులు, బ్రహ్మఅంజలి 563 మార్కులు సాధించినట్లు తెలిపారు.

ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల హవా

వాల్మీకిపురం : మండలంలోని చింతపర్తి జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన కీర్తన 579 మార్కులు, చింతపర్తి శ్రీ విద్యాజ్యోతికి చెందిన దీక్షిత 578 మార్కులు సాధించారు. గండబోయనపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలకు విద్యార్థి మిస్బాతస్నీమ్ 576 మార్కులు, ఏపీఆర్ఎస్ మైనార్టీ బాలికల పాఠశాలకు చెందిన షర్మిల 561 మార్కులు, బాలయోగి గురుకుల పాఠశాలకు చెందిన ఎంటిఎస్ లక్ష్మీప్రియ, 551 మార్కులు సాధించారు.

పది ఫలితాల్లో ప్రతిభ

పీలేరు రూరల్ : పీలేరు మండలంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ చూపినట్లు ఎంఈవోలు పి. లోకేశ్వర్‌రెడ్డి, పద్మావతి తెలిపారు. జ్యోతీబా పూలే గురుకుల పాఠశాల విద్యార్థు జె. భార్గవి 592, కోటపల్లె బాలికోన్నత పాఠశాల విద్యార్థి ఎం. షీమాఖౌరీన్ 588 మార్కులు, పీలేరు జెడ్పీ మెయిన్ స్కూల్ విద్యార్థిని ఎ. ఖౌరున్నీషా 584 మార్కులు సాధించినట్లు వివరించారు.

ప్రభుత్వ బడుల్లో మార్కుల పంట

బి.కొత్తకోట : బి.కొత్తకోట జెడ్పీ బాలికల హైస్కూల్ విద్యార్థిని ఎస్.తమన్నా 594 మార్కులు, పి.దీప్తీ 565, ఎస్.హుమీరా 535, పి.తేజస్వీని 534, కే.సుస్మిత 526 మార్కులు సాధించారు. బి.కొత్తకోట మోడల్ స్కూల్‌లో 60 మందికి 44 మంది, గురుకుల విద్యాలయంలో 73 మందికి 65 మంది పాసవగా వీరిలో కే.భరత్‌కుమార్ 549, సి.కార్తీక్ 534 మార్కులు సాధించారు. కేజీబీవీలో 32 మందికి 20 మంది ఉత్తీర్ణులయ్యారు.

తంబళ్లపల్లెలో..

తంబళ్లపల్లె : మండలంలోని మహాత్మా జ్యోతిరావు పూలే బాలుర రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థి కళ్యాణ్ 559 మార్కులు సాధించాడు. కన్నెమడుగు ఉన్నత పాఠశాల విద్యార్థి ప్రశాంత్‌కుమార్‌రెడ్డి 555 మార్కులు, ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థి జోషిత 553 మార్కులు, రేణుమాకులపల్లె పాఠశాల నుంచి జశ్వంత్ 545 మార్కులు సాధించాడు.

రామసముద్రం విద్యార్థుల ప్రతిభ

రామసముద్రం : మండలంలోని పదవ తరగతి ఫలితాల్లో విద్యార్థులు మంచి ప్రతిభ కనబరిచారు. ఆదర్శ పాఠశాల విదార్థులు 98శాతం ఉత్తీర్ణత సాధించారు. మండల ప్రథమస్థానం ఏ.చందన579, ద్వితీయ స్థానం పి.గీతా 563, తృతీయ స్థానం బి.లతిక 560, సాధించినట్లు ప్రిన్సిపాల్ మునస్వామినాయక్ తెలిపారు. అలాగే రామసముద్రం జెడ్పిహైస్కూల్ సాయిలక 544, విష్ణువర్ధన్ 516, శ్రీనివాసులురెడ్డి 515, నలుగురు విద్యార్థులు 500 పైగా మార్కులు సాధించారు. మట్లవారిపల్లె జెడ్పిహైస్కూల్‌లో నరసింహానాయుడు 545, అఖిల 541, కస్తూరిబా 530 మార్కులు సాధించినట్లు హెచ్ఎం ఎం.బాలసుబ్రమణ్యం తెలిపారు.

పదోతరగతి ఫలితాల్లో విజయకేతనం



చైతన్య టెక్నోస్కూల్ విద్యార్థుల సంబరాలు



విద్యార్థులకు స్వీట్లు తినిపిస్తున్న డైరెక్టర్, ప్రిన్సిపాల్

మదనపల్లె : పదోతరగతి ఫలితాల్లో తమ విద్యార్థులు 100శాతం ఉత్తీర్ణతతో పాటుగా అధిక మార్కులు సాధించారని సురేంద్రారెడ్డి రాయలసీమ చిల్డ్రన్స్ అకాడమీ డైరెక్టర్ వి.దీపక్‌రెడ్డి, ప్రిన్సిపాల్ సాబ్‌జాన్ తెలిపారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ...తమ విద్యార్థిని కే.పర్ణికారెడ్డి 586, డి. జాన్ ఇవాన్ క్రిస్టీ 575 మార్కులు సాధించారన్నారు. 100 శాతం ఉత్తీర్ణతతో పాటుగా, ప్రతి సబ్జెక్టులో 100 కి 90 మార్కులకు పైగానే విద్యార్థులు సాధించారన్నారు.

సత్తా చాటిన విజయభారతి

మదనపల్లె : పదో తరగతి ఫలితాల్లో విజయభారతి విద్యార్థులు సత్తా చాటినట్లు కరస్పాండెంట్ ఎన్. సేతు తెలిపారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ...పదో తరగతి ఫలితాల్లో తమ విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించారన్నారు. పాఠశాలకు చెందిన కాసుల యాస్మిన్ 594, ఖాజీ సయ్యద్ సనా 579, రాజంపేట హఫ్సా 579, పెద్దమేకల మహతిరెడ్డి 578, కంకణాల దీపిక 576, మేకల ప్రార్థన 575 మార్కులు సాధించారన్నారు.

పది ఫలితాల్లో భాష్యం ప్రభంజనం

మదనపల్లె : పదోతరగతి ఫలితాల్లో భాష్యం విద్యార్థులు ప్రభంజనం సృష్టించి, 100శాతం ఉత్తీర్ణత సాధించారని ప్రిన్సిపాల్ దుర్గాప్రసాద్ తెలిపారు. పాఠశాలకు చెందిన భావన 593, గగనసింధు 592, లలితషణ్ముఖప్రియా 588, హర్షిత 586, దీపికా



విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ దుర్గాప్రసాద్

585, మహిలక్ష్మి 583, గోవర్ధన 582, మాధవఅఖిల్ 580 మార్కులు సాధించి సత్తా చాటారన్నారు. విద్యార్థులకు జోనల్ ఇన్‌చార్జ్ లక్ష్మణ్, ప్రిన్సిపాల్ దుర్గాప్రసాద్ ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

శ్రీ చైతన్య టెక్నోస్కూల్ టౌన్‌ఫస్ట్

మదనపల్లె : స్థానిక ప్రశాంత్‌నగర్‌లోని శ్రీచైతన్య టెక్నో స్కూల్ విద్యార్థులు రాష్ట్రస్థాయిలో సత్తా చాటారు. పాఠశాలలో పదోతరగతి చదివిన విద్యార్థి జానం శ్రావణి 597 సాధించి రాష్ట్రస్థాయిలో ర్యాంకర్‌గా నిలవడమే కాకుండా, టౌన్ ఫస్ట్‌గా నిలిచింది. పాఠశాలలోని 138 మంది విద్యార్థులు పరీక్షకు హాజరవగా, 92 మంది విద్యార్థులు 500కి పైగా మార్కులు సాధించారని ప్రిన్సిపాల్ శ్రీధర్ తెలిపారు. ఎస్.రుహినాజ్, 595, మహమ్మద్ ఉల్‌హసన్, 594, జి.భవ్యశ్రీ 592, పూర్ణేష్సాయి 592, రిషితారెడ్డి, వీక్షితలు 591 మార్కులు సాధించినట్లు తెలిపారు.

పార్టీ విజయానికి సమష్టిగా కృషి చేయాలి

– రాజంపేట ఎంపీ పీవీ మిథున్‌రెడ్డి

పీలేరు : సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ విజయానికి సమష్టిగా కృషి చేయాలని రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి వెంకటమిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. సోమవారం స్థానిక ఎంఎస్‌ఆర్ కల్యాణమండపంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడారు. 20 రోజుల పాటు కార్యకర్తలు పార్టీ విజయానికి శ్రమించాలన్నారు. వచ్చే ఐదు సంవత్సరాలు ప్రతి కార్యకర్తను కాపాడుకునే బాధ్యత మేము తీసుకుంటామని హామీ ఇచ్చారు. రాజీనామా చేసిన గ్రామ వలంటీర్ల అందరినీ వైఎస్సార్‌సీపీ అధికారంలోకి రాగానే తిరిగి వలంటీర్లుగా నియమించడం జరుగుతుందన్నారు. టీడీపీ, బీజేపీ, జనసేనలు కలసి దుష్ట కూటమిగా ఏర్పడ్డాయని, వీళ్లు అధికారంలోకి వస్తే ముస్లిం మైనారిటీలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. ఇప్పటికే పీలేరు నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా తాము అభివృద్ధి చేశామని తెలిపారు. రెండో సారి వైఎస్సార్‌సీపీ అధికారంలోకి రాగానే మరిన్ని అభివృద్ధి పథకాలు తీసుకొస్తామని హామీ ఇచ్చారు. గండికోట రిజర్వాయర్ నుంచి పీలేరుతోపాటు మదనపల్లె, తంబళ్లపల్లె, పుంగనూరు నియోజకవర్గాలకు తాగునీటి తోపాటు సాగునీరు అందించే కార్యక్రమం చేపడుతామన్నారు. ఎంపీపీ సతీష్‌రెడ్డి, నాయకులు చైతన్యరెడ్డి, విశ్వనాథరెడ్డి గజమాలలతో ఘనంగా స్వాగతం పలికారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే జి.వి. శ్రీనాథరెడ్డి, మైనారిటీ కమిషన్ చైర్మన్ డాక్టర్ ఇక్బాల్అహ్మద్, ఏపీఎండీసీ డైరెక్టర్ హరీష్‌రెడ్డి, పెద్దిరెడ్డి సుధీర్‌రెడ్డి, జి.వి. రాకేష్‌రెడ్డి, ఎంపీపీ కంభం సతీష్‌రెడ్డి, జెడ్పీటీసీ రత్నశేఖర్‌రెడ్డి, సర్పంచ్ జీనత్ షఫీ, నాయకులు చైతన్యరెడ్డి, మహితా ఆనంద్, నాగరాజమ్మ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీ పెద్దిరెడ్డి వెంకటమిథున్‌రెడ్డి

ఓటు హక్కును వినియోగించుకోండి

నిమ్మనపల్లె : ఆదర్శవంతమైన ప్రజాస్వామ్య నిర్మాణానికి ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎంపీడీఓ షాలెట్ అన్నారు. సోమవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయము నుంచి తవళం క్రాస్ రోడ్డు, నిమ్మనపల్లి బస్టాండు వరకు మండల మహిళా సమాఖ్య వారి ఆధ్వర్యంలో ఓటు హక్కు వినియోగం పై అవగాహన ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు పొంది సక్రమంగా వినియోగించుకోవాలన్నారు. ఓటు హక్కు ఆయుధం లాంటిదని, రాష్ట్ర, దేశ అభివృద్ధిని ఓటు హక్కు ద్వారానే నిర్మించాలన్నారు. మే 13 వ తేదీన జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ తమ ఓటును వినియోగించుకుని, పోలింగ్ శాతాన్ని పెంచాలని కోరారు. మండల వ్యాప్తంగా పోలింగ్ కేంద్రాలను ఇప్పటికే సిద్ధం చేశామన్నారు.

వైఎస్సార్ సీపీతోనే సంక్షేమం, అభివృద్ధి

కురబలకోట : పల్లెలు, ప్రజల మరింత అభివృద్ధి చెందాలంటే వైఎస్సార్ సీపీ ఫ్యాన్ గుర్తుపై ఓట్లేసి గెలిపించాలని ఎమ్మెల్యే సతీమణి పెద్దిరెడ్డి కవితమ్మ కోరారు. కురబలకోట మండలం కడప క్రాస్ సచివాలయ పరిధిలోని గ్రామాల్లో అగ్రామ సర్పంచ్ సుభాషిణి, స్థానిక వైఎస్సార్ సీపీ నాయకులు శ్రీనివాసులు, క్రాస్ నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం ఆమె ఇంటింటా ప్రచారం నిర్వహించారు. పొలాల వద్దకు కూడా వెళ్లి ఓట్లు వేయాలని కోరారు. ఎమ్మెల్యేగా ద్వారకనాథరెడ్డి ఎంతో అభివృద్ధి చేశారన్నారు. ప్రజలకు మరింత మేలు చేయడానికి మేనిఫెస్టోను సీఎం జగన్ ప్రకటిస్తారన్నారు. ప్రచారంలో బైసాని జ్యోతి, బైసాని చంద్రశేఖర్ రెడ్డి, బి. దస్తగిరి, డీఆర్. ఉమాపతిరెడ్డి, క్రాస్ నారాయణరెడ్డి, ఎం. ఫిరోజ్‌ఖాన్, ఎం.అంజాద్‌ఖాన్, భూదేవి,ఆర్కే కృష్ణారెడ్డి, ఆర్సీ



కురబలకోట : ఎన్నికల ప్రచారం చేస్తున్న పెద్దిరెడ్డి కవితమ్మ

ఈశ్వర్‌రెడ్డి, ముద్ర దాము, ఎంపీటీసీ ఆనంద రెడ్డి, కులదీప్‌రెడ్డి, కనకదుర్గ, ముని, రెడ్డెప్ప, రెడ్డికుమారి, క్రాస్ స్వాతి,అర్జున్‌రెడ్డి, సుబ్బారెడ్డి, ఈశ్వర్, వేణుగోపాల్ రెడ్డి, హసన్‌వల్లీ, ముస్తక్. ఈశ్వర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

బండమీదపల్లెలో విస్తృతంగా ప్రచారం

పెద్దమండ్యం : మండలంలోని బండమీదపల్లె పంచాయతీలో వైఎస్సార్‌సీపీ నాయకులు సోమవారం విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. సార్వత్రిక ఎన్నికలలో ఫ్యాన్‌గుర్తుపై ఓటు వేసి వైఎస్సార్‌సీపీని గెలిపించాలని ఎమ్మెల్యే ద్వారకనాథరెడ్డి కుమారుడు పెద్దిరెడ్డి అభినయ్ రెడ్డి, ఓటర్లను కోరారు. పంచాయతీలోని గ్రామాలలో ఆయన స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. అంగడాలవారిపల్లె, బండమీదపల్లె, కొట్టేవాండ్లపల్లె, మిట్టావాండ్లపల్లె, తుస్సావారి పల్లె, నల్లగుట్టపల్లెల్లో ఆయన ఇంటింటా ప్రచారం చేశారు. కార్యక్రమంలో శిద్దవరం విశ్వనాథరెడ్డి, ఎంపీపీ గుర్రం పూర్ణచంద్రిక, జడ్పిటిసి పీరమ్మ, రమేష్, గ్రామ సర్పంచ్ మొలక బయ్యారెడ్డి, మాజీ ఎంపీపీ పి.ప్రసాద్‌రెడ్డి, మొఘల్ చాంద్‌బాషా, కన్నపు రెడ్డెప్పరెడ్డి, మాజీ సర్పంచ్ మొలక సాంబశివారెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.